# తూప్రాన్ 5 వ వార్డులో కాలనీ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- అడిపాడిన కాలనీ వాసులు**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** పువ్వులను కొలిచే సంస్కృతి ఒక్క తెలంగాణ లోనే ఎంతో పవిత్రంగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ వేడుకలు తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని 5 వ వార్డు విద్యానగర్ కాలనీ లో ఎంతో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలను ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలలో మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మ లు పేర్చి,గంగమ్మ కు గౌరమ్మ ను సమర్పణకు చిన్నా పెద్ద తేడా లేకుండా కాలనీ ఆడపడుచులు, యువతుల బతుకమ్మ అడిపాడి బతుకమ్మ లను గంగమ్మ చెంతకు చేర్చారు.అదేవిదంగా ఇమాంపూర్, ఘనపూర్ మండలంలోని పలు గ్రామలలో సైతం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలలో డిజే,చప్పుల్ల నడుమ మహిళలు బతుకమ్మ అడిపాడారు.ఈ వేడుకలలో విద్యానగర్ కాలనీ వాసులు భారీ సంఖ్యలో మహిళలు,యువతులు, పాల్గొన్నారు..

# మేడ్చల్ పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**- తెలిపిన మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**మేడ్చల్ పట్టణ ప్రజలకు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు రామన్న గారి మణికంఠ గౌడ్, ఒక ప్రకటనలో దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద మంచి సాధించిన విజయం దసరా పండుగ అని వారు పేర్కొన్నారు. మహిషాసురునిపై దుర్గామాత సాధించిన విజయా నికి గుర్తుగా అమ్మవారిని కొలుస్తూ దేవి నవరాత్రులు నిర్వహిస్తారన్నారు. ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య పండుగ జరుపుకోవాలన్నారు.

# మేడ్చల్ పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**- మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పట్టణ ప్రజలకు మరియు ముఖ్యంగా మేడ్చల్ మున్సిపల్ సిబ్బందికి పట్టణ పోలీస్ శాఖ సిబ్బందికి వైద్యశాఖ సిబ్బందికి రవాణా శాఖ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల కోసం ఎల్లవేళలా కష్టపడే డిపార్ట్మెంట్ ఉద్దేశించి మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ విజయదశమి శుభాకాంక్షలు తెలపడం జరిగింది మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు కౌడే మహేష్ కురుమ , ఒక ప్రకటనలో దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద మంచి సాధించిన విజయం దసరా పండుగ అని వారు పేర్కొన్నారు. మహిషాసురు నిపై దుర్గామాత సాధించిన విజయానికి గుర్తుగా అమ్మవారిని కొలుస్తూ దేవి నవరాత్రులు నిర్వహిస్తారన్నారు. ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య పండుగ జరుపుకోవాలన్నారు.

# తాగి వచ్చి వేధిస్తుండడంతో భర్తను హతమార్చిన భార్య



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మద్యానికి బానిసై డబ్బుల కోసం వేధించడంతోపాటు పిల్లల్ని కూడా ఇబ్బంది పెడుతుడటంతో అసహనానికి గురైన భార్య భర్తను హతమర్చిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.... మేడ్చల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో నివాసంఉండే శ్రీనివాస్ (45) భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసై శ్రీనివాస్ భార్య సావిత్రితో ప్రతి రోజు తగాదా పడుతున్నాడు. మానసికంగా, శారీకంగా వేధిస్తున్నాడు. ఈక్రమంలో బుధవారం కూడా భార్యతో గొడవ పడ్డారు. అతడి వేధింపులు భరించలేని సావిత్రి ఎదురు తిరిగింది. కట్టెతో విచక్షణా రహితంగా దాడి చేసింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయ పడినశ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీఐ సత్యనారాయణ ఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపారు. సావిత్రిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులుకేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగాకుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మనగర్ ఫేస్ టు రింగ్ రోడ్ రోడ్ నెంబర్ 21 శ్రీష్టి అపార్ట్మెంట్ జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బుధవారంశ్రీ దుర్గా దేవి అవతారం లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల పదవరోజు విజయదశమి లేదా దసరాగా జరుపుకుంటారు. ఈ రోజున దుర్గామాత మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని స్మరించుకుంటారు. నరాత్రులు తొమ్మిది రోజులు జరుగుతాయి, పదవ రోజు విజయ దశమితో కలుపుకొని పండుగ ముగుస్తుంది. దుర్గాదేవి ప్రాముఖ్యత:దుర్గామాత మహిషాసురుడిపై సాధించిన విజయాన్ని సూచిస్తుంది. నవరాత్రులు తొమ్మిది రోజులు ఉంటాయి, పదవ రోజుతో పండుగ పూర్తవుతుంది.దుర్గామాత అలంకారం విశిష్టత కేవలం దేవతా సౌందర్యాన్ని ఆరాధించడం కాదు. ప్రతి ఆభరణం, ప్రతి వస్త్రం, ప్రతి అలంకారం ఒక లోతైన బోధను అందిస్తుంది. ధర్మాన్ని రక్షించేది, చెడును సంహరించేది, సద్గుణాలను అలంకరించేది, భక్తులకు ధైర్యం ప్రసాదించేది దుర్గామాతే అన్న సందేశాన్ని ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతిధ్వనిస్తున్నాయి.అమ్మవారి అలంకార దర్శనం కేవలం భక్తి పరంగా మాత్రమే కాక, పురాణాలు, ఆధ్యాత్మికత, సాంప్రదాయం కలగలిసి ఉన్న ఒక దివ్య అనుభూతిగా నిలుస్తోంది. మహిషాసురుడు అనే రాక్షసాధిపతి దుర్మార్గాలను అరికట్టడానికి సకల దేవతలు తమ తమ శక్తులను సమ్మిళితం చేశారు. ఆ దివ్యశక్తి రూపమే దుర్గామాత.భక్తుల నమ్మకం ప్రకారం, అమ్మవారి అలంకారాలను దర్శించుకోవడం ద్వారా వారు తమ జీవితంలో ధైర్యం, శాంతి, సమృద్ధి పొందుతారని విశ్వాసం. "అమ్మవారి రూపాన్ని చూసిన వెంటనే మనలో చెడును జయించాలన్న ధైర్యం ఉత్పన్నమవుతుంది. మనసు సద్గుణాలతో అలంకరించుకోవాలని అమ్మవారి రూపమే బోధిస్తోంది" అనిభక్తులు అన్నారు.ప్రతిరోజూ కొత్త అలంకారంలో దర్శనమిస్తూ దుర్గామాత భక్తు హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతి వెలిగిస్తుండటం ఈ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక మహిమను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా వారు అన్నారు.

ఈ కార్యక్రమంలోభాగ్యలక్ష్మి ఆదిత్య రాందాస్ గిరి యోగ శశాంక్ చోటు మోహన్ సాయి శకుంతల రమేష్ గణేష్ చందు సిద్దు సమీర్ ముస్కాన్ మేహక్ తేజశ్రీ కార్తీక్ రియా మరియు జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో గుడ్ సమారిటన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం, అల్పాహార పంపిణీ

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
గుడ్ సమారిటన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కన్నా.ప్రవీణ్ జన్మదినోత్సవన్ని పురస్కరించుకొని సౌమ్య సహకారంతో,గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ వ్యవస్తాపకులైన చిట్టేలు కోటేశ్వరరావు – చిట్టేలు హరీష్ చేతుల మీదుగా స్థానికంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటిగా హైదరాబాద్ కుత్బుల్లాపూర్ రహదారుల ప్రక్కన వుంటున్నటువంటి నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.షాపూర్ నగర్ లోని నయశ్రీ హోమ్ లో ఉంటున్నటువంటి అనాధ పిల్లలకు అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ, లిప్రవీణ్, సౌమ్య కుటుంబసభ్యులు పేదల ఆకలి తీర్చాలనే సంకల్పం చాలా గొప్పదని చెప్పారు.ప్రతి ఒక్కరూ వీరిలా ఆలోచించి మాకు సహకారం అందిస్తే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో



చేయవచ్చన్నారు. ట్రస్ట్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు



తెలిపారు.ఈ కార్యమంలో బెజవాడ.హేమంత్, దేవెళ్ల. వరప్రసాద్, ఇతర కుటుంబసభ్యులు పాల్గొనటం జరిగింది.

# జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో దసరా సందర్భంగా ఆయుధ, వాహన పూజలు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా లిఅయ్యుధ పూజ, వాహన పూజలులి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వి. నర్సింహా రావు, ఎస్సైలు సందీప్, నాయక్ లతో పాటు ఏఎస్సై కిష్టయ్య ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అంతా పాల్గొన్నారు.పురోహితునిగా శ్రీ గాయత్రీ



బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖకు సేవా చిహ్నాలైన వాహనాలు, పనిముట్లు, ఆయుధాలకు పూజలు చేయడం ద్వారా లిశ్రేయస్సు, విజయాలు, భద్రత కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా సీఐ వి. నర్సింహా రావు మాట్లాడుతూ "ప్రజా రక్షణ



కోసం వాడే వాహనాలు, సామాగ్రి కూడా దైవస్వరూపంగా భావిస్తూ. దసరా సందర్భంగా వాటిని పూజించడం ఒక శుభసూ చక ం"పేర్కొన్నారు. అందరికి దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు.

# అలరించిన శివ డాన్స్ స్టూడియో చిన్నారులు

**చిన్నారులకు సర్టిఫికెట్స్ బహుమతులను అందజేసిన అమ్మ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు**





శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలోని



చందా నగర్ లో అమ్మ భవాని యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలోమంగళవారం అమ్మవారి మహోత్సవంలో 10 వ రోజు రోజు శ్రీ కనకదుర్గమ్మ దేవి అవతారం ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శివ మాస్టర్శివ డాన్స్ స్టూడియో నుండి చిన్నారులు వివిధ అమ్మవారి పాటలకు డాన్స్ లు చేయడం జరిగింది. అనంతరం చిన్నారులకు అమ్మ భవాని యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సర్టిఫికెట్, మరియు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ శివ మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండి చదువుతోపాటు ఆటపాటలు కూడా నేర్పించాలని అన్నారు. ఆసక్తి ఉన్నవారు మా స్టూడియోలో పిల్లలను చేర్పించగలరని అన్నారు. అదేవిధంగా అమ్మ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మా యొక్క ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి మంచి ప్రోగ్రామ్ ని ఏర్పాటు చేసినందుకు శివ డాన్స్ స్టూడియో మాస్టర్ కి మరియు చిన్నారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏం వయ్యారం రా బాబు

సినిమా ఇండస్ట్రీలో ఎన్ని సినిమాలు చేశాం అన్నది కాదు ఎంత క్రేజ్ తెచ్చుకున్నాం అనేది ముఖ్యం.. చాలా మంది హీరోయిన్స్ పదుల సంఖ్యలో సినిమాలు చేసినా అంతగా గుర్తింపు తెచ్చుకోరు. కానీ కొంతమంది భామలు మాత్రం ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు.సినిమా ఇండస్ట్రీలో ఎన్ని సినిమాలు చేశాం అన్నది కాదు ఎంత క్రేజ్ తెచ్చుకున్నాం అనేది ముఖ్యం.. చాలా మంది హీరోయిన్స్ పదుల సంఖ్యలో సినిమాలు చేసినా అంతగా గుర్తింపు తెచ్చుకోరు. కానీ కొంతమంది భామలు మాత్రం ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. ఇప్పటికే చాలా మంది యంగ్ బ్యూటీ తక్కువ సినిమాలతో పాపులర్ అయ్యి.. ఇప్పుడు బిజీ బిజీగా గడుపుతున్నారు.సినిమా ఇండస్ట్రీలో ఎన్ని సినిమాలు చేశాం అన్నది కాదు ఎంత క్రేజ్ తెచ్చుకున్నాం అనేది ముఖ్యం.. చాలా మంది హీరోయిన్స్ పదుల సంఖ్యలో సినిమాలు చేసినా అంతగా గుర్తింపు తెచ్చుకోరు. కానీ కొంతమంది భామలు మాత్రం ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. ఇప్పటికే చాలా మంది యంగ్ బ్యూటీ తక్కువ సినిమాలతో పాపులర్ అయ్యి.. ఇప్పుడు బిజీ బిజీగా గడుపుతున్నారు.



వారిలో శాన్వి మేఘన ఒకరు. శాన్వి మేఘన 1998 సెప్టెంబరు 12న హైదరాబాద్‌లో జన్మించింది. ఈ ముద్దుగుమ్మ 2019లో "సైరా నరసింహారెడ్డి" సినిమాతో తన సినీ జర్నీని ప్రారంభించింది. ఆ తర్వాత "పిట్ట కథలు" , "బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్", "పుష్పక విమానం", "మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్" వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.వారిలో శాన్వి మేఘన ఒకరు. శాన్వి మేఘన 1998 సెప్టెంబరు 12న హైదరాబాద్‌లో జన్మించింది. ఈ ముద్దుగుమ్మ 2019లో "సైరా నరసింహారెడ్డి" సినిమాతో తన సినీ జర్నీని ప్రారంభించింది. ఆ తర్వాత "పిట్ట కథలు" , "బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్", "పుష్పక విమానం", "మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్" వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది."పుష్పక విమానం"లో ఆమె షార్ట్ ఫిల్మ్ హీరోయిన్‌గా చేసిన పాత్ర ప్రేక్షకులను మెప్పించింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు ఆరు సినిమాలు చేసింది. అలాగే తమిళ్ లో ఓ సినిమా చేసింది. తమిళ్ లో ఆమె కుటుంబస్థాన్ అనే సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది."పుష్పక విమానం"లో ఆమె షార్ట్ ఫిల్మ్ హీరోయిన్‌గా చేసిన పాత్ర ప్రేక్షకులను మెప్పించింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు ఆరు సినిమాలు చేసింది. అలాగే తమిళ్ లో ఓ సినిమా చేసింది. తమిళ్ లో ఆమె కుటుంబస్థాన్ అనే సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తెలుగులో రీసెంట్ గా టుక్ టుక్ అనే సినిమా చేసింది. చేసిన సినిమాలన్ని మంచి టాక్ సొంతం చేసుకున్నా ఈ భామకు మాత్రం అంతగా గుర్తింపు రాలేదు. సినిమా పరిశ్రమలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తోంది ఈ అమ్మడు. ఇప్పటికైన ఈ అమ్మడికి పెద్ద సినిమా ఆఫర్స్ వస్తాయేమో చూడాలి. తెలుగులో రీసెంట్ గా టుక్ టుక్ అనే సినిమా చేసింది. చేసిన సినిమాలన్ని మంచి టాక్ సొంతం చేసుకున్నా ఈ భామకు మాత్రం అంతగా గుర్తింపు రాలేదు. సినిమా పరిశ్రమలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తోంది ఈ అమ్మడు. ఇప్పటికైన ఈ అమ్మడికి పెద్ద సినిమా ఆఫర్స్ వస్తాయేమో చూడాలి.ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఆ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఫోటోలకు కుర్రాళ్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఆ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఫోటోలకు కుర్రాళ్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# దుర్వినియోగంపై నాగార్జున పోరాటం

# ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు

టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జునకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆన్‌లైన్ వేదికలపై ఆయన పేరు, ఫొటోలతో పాటు, వాయిస్ ఇతర గుర్తింపు లక్షణాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అనధికారికంగా దుర్వినియోగం చేయకుండా రక్షించాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో తన వ్యక్తిత్వాన్ని తప్పుగా వాడుకుంటున్నారని ఇది తన గౌరవాన్ని, ప్రతిష్టను దిగజారుస్తుందని నాగార్జున ఇటీవల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తన పేరు, ఇమేజ్‌ని వాడుకుంటున్నారని పిటిషన్‌లో తెలిపాడు. అయితే ఈ పిటిషన్‌ని నేడు విచారించిన హైకోర్టు నాగార్జున పర్సనాలిటీ హక్కులకు రక్షణ కల్పిస్తూ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది.నాగార్జున వ్యక్తిత్వ లక్షణాలను అనధికారికంగా ఉపయోగించే లేదా అభ్యంతరకరమైన సెట్టింగ్‌లలో చూపే పలు వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై న్యాయస్థానం నిషేధం విధించింది. అలాగే పిటిషన్‌లో గుర్తించిన వెబ్‌లింక్‌లను 72 గంటల్లోగా తొలగించాలని ఇంటర్మీడియరీలకు , సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు) కోర్టు ఆదేశించింది. అయితే తనకు రక్షణ కల్పించినందుకు నాగార్జున ఢిల్లీ హైకోర్టుకు తన న్యాయవాదుల బృందానికి సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఐశ్వర్య రాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్ వంటి బాలీవుడ్ ప్రముఖులు కూడా ఇలాంటి ఉత్తర్వులనే పొందారు.



# శశిరేఖ సర్‌ప్రైజ్‌తో వస్తోంది

సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత అనీల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తోన్న చిత్రం మన శంకర్ వరప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు. నయనతార కథానాయిక. చిరంజీవి 157 వ చిత్రంగా ప్రారంభమైన ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకు ంటుంది. వచ్చే సంక్రాంతికి థియేటర్లకు తీసుకు వస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్లు, గ్లిమ్స్ వీడియోలు అంతకుమించి అనే రేంజులో స్పందనను దక్కించుకున్నాయి. టాలీవుడ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి హీరోగా రాబోతున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవలే కేరళ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా నుంచి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దసరా పండుగ కానుకగా.. మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి నయనతార పాత్రను పరిచయం మేకర్స్. ఈ సినిమాలో నయన్ శశిరేఖ అనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో నయన్ పసుపు రంగు చీరలో మెరిసిపోతుంది. ఇక కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాకి భీమ్స్ సంగీతం అందిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.అయితే విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఈ సినిమా నుంచి శశిరేఖ )గా చేస్తున్న నయనతార పేరును రివీల్ చేసి గురువారం సర్‌ప్రైజ్ ఉందంటూ మేకర్స్ ఓ ప్రకటన రిలీజ్ చేశారు. ఇప్పుడు ఇందుకు సంబంధించిన పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది.




# ఇడ్లీ కొట్టు మూవీ రివ్యూ

తమిళ స్టార్ హీరో ధనుష్ , నిత్యామీనన్ జంటగా నటించిన సినిమా 'ఇడ్లీ కొట్టు' (%×ఎర్రీఎ ఖశీబ%). 'పా పాండి, రాయన్, జాబిలమ్మ నీకు అంత కోపమా' సినిమాల తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన నాలుగో సినిమా ఇది. దీనికి నిర్మాత కూడా ధనుషే. 'తిరు' (%ప్తుఅతీబ%) చిత్రం తర్వాత ధనుష్, నిత్యామీనన్ మరోసారి జోడీ కట్టిన 'ఇడ్లీ కొట్టు' దసరా కానుకగా అక్టోబర్ 1న విడుదలైంది. సొంత ఊరును, కన్నవారిని, వారసత్వంగా వచ్చిన ఉపాధిని వదిలి దూరంగా వెళ్ళిపోవడం మంచిది కాదనే సందేశంతో తెరకెక్కిన 'ఇడ్లీ కొట్టు' ఎలా ఉందో చూద్దాం.శివ కేశవులు (రాజ్ కిరణ్ ), కస్తూరి (గీత కైలాసం) ఒక్కగానొక్క కొడుకు మురళీ (ధనుష్). తల్లి (వడివుక్కరసి) నుండి ఇడ్లీ వేయడం నేర్చుకున్న శివకేశవులు సొంతూరు శంకరాపురంలో 'ఇడ్లీ కొట్టు'తో ఫేమస్ అవుతాడు. కొడుకు మురళీ కూడా తన తదనంతరం ఇదే హోటల్ ను నడపాలని కోరుకుంటాడు. హోటల్ మేనేజ్ మెంట్ లో పట్టా పొందిన మురళీ... తండ్రి ఆలోచనలకు భిన్నంగా బ్యాంకాక్ లో ఎ.ఎఫ్.సి. గ్రూప్ హోటల్స్ లో ఉన్నత ఉద్యోగంలో చేరతాడు. ఆ సంస్థ అధినేత విష్ణువర్ధన్ సత్యరాజ్‌కూతురు మీరా (షాలినీ పాండే %హాష్ట్రుశ్రీఅఅఅ గ్రాఖఅఎవఎ%) మురళీని ఇష్టపడటంతో ఆమెతో పెళ్ళి ఏర్పాట్లు జరుగుతాయి. మీరా, మురళీని పెళ్ళాడటం ఆమె అన్న అశ్విన్ (అరుణ్ విజయ్ కు ఇష్టం ఉండదు. మూడు, నాలుగు రోజుల్లో పెళ్ళి అనగా మురళీ తండ్రి కన్నుమూయడంతో హుటాహుటిన అతను ఇండియాకు వచ్చేస్తాడు. తండ్రి హఠాన్మరణంతో మురళీ జీవితంలో ఎలాంటి మార్పులు జరిగాయి? ఇంటర్నేషనల్ బిజినెస్ టైకూన్ కుమార్తెతో జరగాల్సిన పెళ్ళిని మురళీ ఎందుకు కాన్సిల్ చేసుకున్నాడు? తండ్రి ఆశలను, ఆశయాలను నిలబెట్టడం కోసం అతను ఏం చేశాడు? ఆ క్రమంలో మురళీకి బాసటగా నిలిచిన కళ్యాణీతో అతనికి ఉన్న అనుబంధం ఏమిటీ? మురళీని ఇబ్బంది పెట్టాలని చూసిన పట్టాభి (సముతిర ఖని)కి ఏ గతి పట్టింది? ఇదే మిగతా సినిమా.సొంత ఊరును, తల్లిదండ్రులను విడిచి ఇవాళ యువత భవిష్యత్తును వెతుక్కుంటూ రెక్కలొచ్చిన పిట్టల మాదిరి నగరాలకు, విదేశాలకు వలస వెళ్ళిపోతోంది. మెరుగైన ఉపాధి అవకాశాల కోసం వారు తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుపట్టలేం. నూటికో, కోటికో ఒకరిద్దరు మాత్రం మూలాలను వెతుక్కుంటూ తిరిగి సొంతూరుకు వస్తున్నారు. అలాంటి ఓ మురళీ అనే యువకుడి కథే ఈ సినిమా. తండ్రి మరణానంతరం తిరిగి వచ్చిన ఆ యువకుడు సొంతవూరి మనుషుల మనసుల్ని ఎలా గెలిచాడు? తండ్రి చిన్నప్పుడు బోధించిన 'అహింసా పరమో ధర్మః' అనే మాటను ఆచరించడానికి ఎంత కష్టపడ్డాడు? అనేది తెలిపే ప్రయత్నం చేశాడు ధనుష్‌తండ్రి బాటలో సాగడానికి సిద్ధమైన మురళీ కష్టాలు గట్టెక్కి, ఊరి వారి విశ్వాసాన్ని అతను తిరిగి పొందదడంతో ఫస్ట్ హాఫ్ పూర్తవుతుంది. నిజానికి అక్కడితో సినిమా అయిపోయినట్టే. కాకపోతే... విష్ణువర్ధన్ లాంటి బిజినెస్ టైకూన్ తో గొడవప డితే... ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందో చెప్పడానికి ద్వితీయార్థంపై ఆధార పడ్డాడు ధనుష్. అందువల్ల ఫస్ట్ హాఫ్‌లో ఉన్న సెంటిమెంట్ సెకండ్ హాఫ్ లో మిస్ అయ్యింది. ద్వితీయార్థం అంతా విలన్ ఇగో క్లాష్ తో యాక్షన్ మూవీగా మారిపోయింది. అహింస తో అవతలివాళ్ళ మనసుల్ని జయించాలని మురళీ అనుకున్న తర్వాత కథ నెమ్మదించింది. అక్కడక్కడే కథ తిరగడంతో ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టినట్టు అయ్యింది.ధనుష్ ఎంచుకున్న కథ మంచిదే అయినా... ఇవాళ్టి జనరేషన్ నుండి దీనికి ఆమోదం లభించడం కష్టం. 'ఓకల్ ఫర్ లోకల్' అనే నినాదాన్ని ఇవాళ కేంద్ర ప్రభుత్వం జపిస్తోంది. మురళీ కూడా కెరీర్ ప్రారంభంలో తండ్రితో ఈ విషయమై చర్చిస్తాడు. అయితే అందుకు ఆయన ససేమిరా అనడంతో తప్పని పరిస్థితుల్లో ఊరు వదిలి వెళ్ళిపోతాడు. నిజానికి ఆ ప్రస్తావన మురళీతో అప్పుడు తెప్పించకుం డా, తండ్రి మరణానంతరం అతను తన మనసులోని ఆలోచనలను కార్యరూపంలో పెట్టినట్టు చూపి ఉంటే... బాగుంది. తన తండ్రి ప్రారంభించిన ఇడ్లీ కొట్టును అంతర్జాతీయ స్థాయిలోకి తీసికెళ్ళినట్టు చూపించి ఉంటే... ఈ తరానికి కొంతలో కొంత ఆదర్శప్రాయంగా సినిమా ఉండి ఉండేది. కానీ ధనుష్ ఆ ప్రయత్నం చేయలేదు. దాంతో ఇది అవుట్ అండ్ అవుట్ సెంటిమెంట్ అండ్ ఇగో క్లాష్ మూవీగా ఉండిపోయిందినటీనటుల విషయానికి వస్తే ధనుష్ తన పాత్రను బాగా పోషించాడు. దర్శకుడిగానూ తనదైన ముద్రను వేశాడు. కానీ కథను రాసుకోవడంలోనే తడబడ్డాడు. నిత్యామీనన్ ఎంట్రీ కాస్తంత ఆలస్యమైనా... ఎప్పటిలానే సహజ నటనను ప్రదర్శించింది. షాలినీ పాండేకు చాలా రోజుల తర్వాత మంచి పాత్ర లభించింది. ముఖ్యంగా క్లయిమాక్స్ లో ఆమె పాత్రను దర్శకుడు ధనుష్ ఎలివేట్ చేసిన తీరు బాగుంది. రాజ్ కిరణ్, గీతా కైలాసం, సత్యరాజ్, అరుణ్ విజయ్, ఇలవరసు ఇలా అంతా తమ పాత్రలకు చక్కని న్యాయం చేకూర్చారు. ఇతర ప్రధాన పాత్రలను ఇందుమతి మణికందన్, బ్రిగిడ సగా, 'ఆడుకాలం' నరేన్, పార్తీబన్, సముతిర కని తదితరులు పోషించారు. జీవీ ప్రకాశ్ నేపథ్య సంగీతం బాగుంది. నేపథ్యంలో వచ్చే పాటలకు అందించిన సాహిత్యం, స్వరాలు చక్కగా ఉన్నా యి. ఈ సినిమాకు కిరణ్ కౌశిక్ సినిమాటోగ్రఫీ అందించగా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ చేశారు. ఆకాశ్ భాస్కరన్, ధనష్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని తెలుగులో చింతపల్లి రామారావు విడుదల చేశారు. దసరా కానుకగా వచ్చిన 'ఇడ్లీ కొట్టు'ను కుటుంబమంతా కలిసి చూడొచ్చు. ద్వితీయార్థం సాగిన తీరు మూవీకి మెయిన్ మైనస్ అని చెప్పకతప్పదు.రేటింగ్ 2.5/ 5




# గరం గరం నామినేషన్స్ మీ లాంటి ఫ్రెండ్స్ నాకు వద్దు

బిగ్ బాస్ సీజన్ 9లో నాలుగో వారం నామినేషన్స్ గరం గరంగా సాగాయి. నామినేషన్స్ లో మరోసారి హౌస్ మేట్స్ మధ్య రచ్చ జరిగింది. ఇప్పటికే మూడు వారలకుగాను ముగ్గరు ఇంటి సభ్యులు హౌస్ నుంచి బయటకు వచ్చేశారు. ఇక నాలుగో వారంలో నామినేషన్స్ మాత్రం హౌస్ మేట్స్ మధ్య గొడవలు గట్టిగానే జరిగాయి. ఇక ఈ నామినేషన్స్ లో రాము గురించి మాట్లాడుతూ సంజన వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. హరిత హరీష్‌ని రాము, ఫ్లోరా నామినేట్ చేయడంతో అసలు రచ్చ మొదలైంది. అలాగే నామినేషన్స్ లో సంజన గతంలో రాము రాథోడ్ పై చేసిన వ్యాఖ్యలు మరోసారి వివాదంగా మారాయి. నువ్వు ఎక్కడి నుంచి వచ్చావో తెలీదు కానీ కాస్త ఓపిక నేర్చుకో అంటూ సంచనా కామెంట్ చేసింది.నువ్వు ఎక్కడి నుంచి వచ్చావ్ అనే వర్డ్ కరెక్ట్ కాదు అంటూ శ్రీజ మంచి పేరు తెచ్చుకుందామని ట్రై చేసింది.. ఇంతలో సంజన వివరణ ఇవ్వడానికి ట్రై చేసింది. ఓపిక లేని ప్లేస్ నుంచి వచ్చారని వివరంగా చెప్పాను.. నా ఉద్దేశం అయితే అదే అంటూ సంజన చెప్పుకొచ్చింది. ఆతర్వాత ఈ విషయం పై హరీష్, రాము డిస్కషన్ పెట్టారు. రాము సంజన కామెంట్స్ పై మాట్లాడుతూ.. నేను మాట్లాడను ఆడియన్స్ మాట్లాడతారు అని చెప్పుకొచ్చాడు.అది చాలా తప్పు అలా అనకూడదు.. అని సుమన్ శెట్టి, హరీష్ రాముకి మద్దతుగా నిలిచారు. నీకు కోపం వస్తే మాటలు వదిలేస్తావ్ నేను నీకు ఆరోజు కూడా చెప్పాను.. అంటూ సంజనతో ఇమ్మానుయేల్ డిస్కషన్ పెట్టాడు. నాకు తెలుగులో డబుల్ మీనింగ్, ట్రిపుల్ మీనింగ్ తెలీదబ్బా.. అంటూ సంజన ఇమ్మూతో చెప్పుకొచ్చింది. ఆతర్వాత శ్రీజని నామినేట్ చేసింది రీతూ చౌదరి. ఒక మనిషిని గిచ్చి అది నొప్పొస్తుందా లేదా అది ఎంటర్‌టైన్‌మెంట్ ఉందా లేదా అని మాట్లాడటం రాంగ్ అని మేము అనుకుంటు న్నాం..అని రీతూ శ్రీజను నామినేట్ చేసింది.



శ్రీజ ఇందులో ఇన్వాల్వ్ అయిందని ప్రియ చెప్తే కానీ నాకు తెలీదు అని అని కొత్తగా వచ్చిన దివ్య చెప్పుకోచ్చి ంది. దాంతో దివ్య పై శ్రీజ రెచ్చిపోయింది. నువ్వు మాట్లాడి నప్పుడు నేను మాట్లాడలేదు.. నన్ను పూర్తి చేయనివ్వు.. అంటూ శ్రీజ సీరియస్ అయ్యింది. పెట్టింద ెవరూ.. అని దివ్య అనగానే..నేనే పెట్టా.. అని శ్రీజ చెప్పింది. అది నా తప్పా.. నువ్వు చూడ కపోవడం.. అంటూ దివ్య కూడా రెచ్చిపో యింది. హరీష్‌ని ఫ్లోరా నామినేట్ చేస్తూ రీజన్ చెప్పింది. ఎక్కడైతే నమ్మకం లేదో అక్కడ స్నేహం ఉండదు.. అది రూల్ నెం.1.. అని ఫ్లోరా చెప్పింది. ఫస్ట్ ఆఫ్ ఆల్ మీ లాంటి ఫ్రెండ్స్ నాకు వద్దు, తప్పు విషయంలో స్టాండ్ తీసుకుంటే మీకు ప్రాబ్లమ్ అవుతుంది.. అని హరీష్ చెప్పాడు. రాము కూడా హరీష్‌ని నామినేట్ చేయగానే గొడవ జరిగింది.. ఇద్దరి మధ్య డిస్కషన్ జరుగుతుండగా.. మధ్యలో తనూజ దూరింది.. తనూజ మాట్లాడుతూ.. మీ బట్టే ఉంటుంది నా ఎక్స్‌ప్రెషన్.. మీకు సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడం వచ్చు మాటలు రావు.. అంటూ హరీష్‌పై తనూజ ఫైర్ అయింది

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794